THE ANDHRA PATRIKA -MADRAS.

రాష్ట్రంలో పురపాలక సంఘాలకు నూత్న అధ్యక్షుల ఎన్నిక
—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

31837

మరణ సుంకాల బిల్లును సెలెక్టు కమిటీకి నివేదింప ప్రజాసభ నిర్ణయం
—6 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 220 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO. బుధవారం 12-11-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

కాశ్మీర్ పైపాకిస్థాన్ దురాక్రమణ జరిపినట్లు ముందు నిర్ణయించాలి

భద్రతా మండలికి ఇండియా అభ్యర్థన

రాయలసీమలో నీటి కరువు

వ్యవసాయమంత్రి సూచన

మదరాసు, నవం 11 వ్యవసాయ మంత్రి శ్రీ ఆర్ వాకాటగాడ ఇవ్వాళ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ లోతైన గొట్టపుబావులను విరివిగ త్రవ్వినా రాయలసీమలో మంచినీటి కరువు తీరగలదని అన్నారు. సౌరాష్ట్రంలో గొట్టబావులు త్రవ్వుటవలన మంచినీటి సమస్య కొంతవరకు శాశ్వతముగ పరిష్కారమైందనికూడ మంత్రి గారు తెలియజేశారు.

గొట్టపుబావులు త్రవ్వినా మంచినీటి సమస్యతీరుటయేగాక కొంత పొగు కూడ చేయవచ్చని మంత్రి గారు అన్నారు.

బ్రిటన్-అమెరికా తీర్మానానికి భారత ప్రభుత్వ నిరాకరణ

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబర్ 10 ఐక్యరాజ్య సమితిలో బ్రిటన్ ప్రతిపాదించిన కాశ్మీరు తీర్మానాన్ని నిరాకరించవ భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు నాకు తెలుస్తున్నది పాకిస్థాన్ను దురాక్రమణదారుగా నిర్ణయించి, వెంటనే పాక్ సేనలను కాశ్మీరునుండి తరలించాలని మొదట భారతదేశం చేసిన ఫిర్యాదుపై భద్రతా సంఘం నిర్ణయం చేయాలని కోర, భారతప్రభుత్వం నిశ్చయించినట్లుగానూడ నాకు తెలుస్తున్నది

కాశ్మీరు సమస్యపై సమితిలో అమెరికా బ్రిటనులు ప్రతిపాదించినతీర్మానాన్ని సమితిలోని భారత రాయభార వర్గంవారు నిరాకరిస్తారని నేడు ఢిల్లీలో అధికారరీత్యా తెలియవచ్చినట్లు పి టి ఐ వారు తెలుపుతున్నారు కాశ్మీరు దండయాత్రలో పాకిస్థాన్ మరీక్రందని, మొదటచేసిన ఫిర్యాదును భద్రతాసంఘం విచారించాలని భారత రాయభారవర్గం పట్టు బట్టుతుందనిగూడా తెలుస్తున్నది ఐక్యరాజ్య సమితి ప్రణాళిక 35 సూత్రాన్ని అనుసరించి భారత ప్రభుత్వం ఐదుఏండ్లక్రిందట భద్రతాసంఘంలో ఈ ఫిర్యాదు చేసిందని పాఠకులకు తెలిసివున్నది కొండజాతులకు, దండయాత్రచేసిన యితరులకు పాకిస్థాన్ చేస్తున్న సహాయం వెంటనే ఆగిపోవాలని భారతదేశం కోరింది కాశ్మీరులో పాకిస్థాన్ సైన్యాలు పోరాడుతున్నవని పాకిస్థాన్ దురాక్రమణ చేసిందని కొన్నాళ్లయిన తరువాత స్పష్టమైంది ఇప్పుడు అమెరికా బ్రిటనులు కలిసి ప్రతిపాదించిన తీర్మానం మహాపర్వ బాయకమైనదని నాకు గ్రాహం యింతవరకు చేసిన విచారణ నుత్రోసి రాజు చేసేదిగావున్నదని అభిజ్ఞవర్గాలవారు అభిప్రాయపడుతున్నట్లు కనిపిస్తున్నది బ్రిటిషు ప్రభుత్వాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తూ బ్రిటిషు ప్రతినిధి సర్ గ్లాడ్విన్ జబ్ చేసిన వుపన్యాసము దుష్టమైనదని, నిజమును వికృతంచేసేదిగా వున్నదని ఈవిషయమునుపై భద్రతా సంఘంచేసిన తీర్మానములను సరుసరొనకుండా సర్ గ్లాడ్విన్ కొత్త పంథాలో కాక్కొని యిక్కడ అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు అమెరికా బ్రిటన్లు రెండూ కలిసి ప్రతిపాదించిన ఈ తీర్మానంపై అమెరికన్ ప్రతినిధి యింకా మాట్లాడక పోవడం గమనించదగిన విషయము

కాశ్మీరు డిప్యూటీ మంత్రుల జీతాలబిల్లు

శ్రీనగర్, నవంబరు 10: కాశ్మీరు డిప్యూటీ మంత్రుల జీతాల, అలవెన్సుల బిల్లును, ప్రభుత్వంవారు ప్రతిపాదించిన దానిని విచారణకు తీసుకొన వేడుకు కాశ్మీరు శాసనసభవారు నిరాకరించారు డిప్యూటీ మంత్రులకు 800 రూపాయల జీతము, ఉచితంగా కారు, దాన్ని పరిరక్షణస్థితిలో వుంచుకోడానికి నెలకు 200 రూపాయలు యివ్వాలని ఈ బిల్లు కోరుతున్నది సభవారు బిల్లును పూర్తిగా నిరాకరించినట్లా లేక మరొక సమావేశానికి వాయిదా వేసినట్లా అనే విషయంపై నేను తరువాత నిర్ణయం చేస్తాను అని స్పీకరు గులామ్ మహమ్మద్ సాదిక్ అన్నారు

కొరియా సమస్యా పరిష్కారానికి పదకొండు రాజ్యాల కమిషన్

సమితి రాజకీయ సంఘంలో సోవియట్ విదేశాంగమంత్రి ప్రతిపాదన

ఐక్యరాజ్య కార్యాలయం, నవంబరు 10 కొరియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించేనిమిత్తం 11 రాజ్యాలతోకూడిన కమిషన్ను ఒకదానిని నియమించాలంటూ రష్యా విదేశాంగమంత్రి ఆండ్రీ విషిన్స్కీ రాజకీయ కమిటీలో ఈవేళ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు ఈ విషయమై లోగడ ఆయన ప్రతిపాదించిన తీర్మానానికి ఈ కొత్త తీర్మానానికి కొంత వ్యత్యాసం వుంది

పాత తీర్మానంలో, కొరియా సమస్యా పరిష్కారాన్ని కమిషన్ పర్యవేక్షణక్రింద కొరియన్లు తామైపాధించాలని పేర్కొనబడింది. అంతేకాక కమిషన్లో కొరియా యుద్ధంలో పాల్గొంటున్న రాజ్యాలు మాత్రమే సభ్యత్వం వహించాలని నిర్దేశించబడింది కాని ఇప్పటి పరిష్కృత పాఠంలో, కొరియా ఏకీకరణ అంతిమ లక్ష్యంగా, కొరియా యుద్ధాన్ని వెంటనే ముగింపు పరచడానికి కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలనీ, యుద్ధ ఖైదీలను వారి వారి స్వస్థానాలకు చేరవేయడంలో కూడా కమిషన్ తోడ్పడాలనీ, విషిన్స్కీ ప్రతిపాదించారు కొరియా ఏకీకరణ కార్యకలాపాన్ని కమిషన్ పర్యవేక్షణక్రింద కొరియన్లే నిర్వహించాలన్నంతవరకు పాత తీర్మానం కొత్త తీర్మానం ఏకీభవిస్తున్నాయి

పోతే యిక, కమిషన్లో కొరియా యుద్ధంలో పాల్గొంటున్న రాజ్యాలే సభ్యత్వం వహించాలని పాత తీర్మానంలో ప్రతిపాదించబడి వుండగా, కొత్తతీర్మానంలో అజాబితా కూడా మరికొన్ని యితరరాజ్యాలు కూడా చేర్చబడినవి కమిషనులో ఈక్రింది రాజ్యాలూ సభ్యత్వం వహించాలని ఆయన నేటి పాలాంతరంలో పేర్కొన్నారు.-

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా, చైనాప్రజారిపబ్లిక్, ఇండియా, బర్మా, స్వీడ్జర్లాండు, కెనడా సోవియా, కొరియా ప్రజారిపబ్లికు, దక్షిణ కొరియా ఈపైతీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఆండ్రే విషిన్స్కీ, యుద్ధఖైదీల సమస్యా పరిష్కారానికి ఐక్యరాజ్యాలు చేసిన ప్రతిపాదన తమకు సుతరాయూ అంగీకారయోగ్యం కాదని స్పష్టంచేశారు.

స్వదేశానికి తిరిగి పోవటమూ మానటమూ అనేది యుద్ధఖైదీల యిష్టాయిష్టాలకు వదలివేయాలనేవాదం జెనీవా ఒడంబడికకు ప్రత్యక్షవిరుద్ధం అనీ, ఐక్యరాజ్యాలు ఈ వాదాన్ని వదులుకోకపోయినట్లయితే, యుద్ధవిరమణ సంభాషణలు విఫలం అవడం తథ్యం అనీ, విషిన్స్కీ హెచ్చరిక చేశారు

మాజీ ఐక్యరాజ్య సర్వసేనాని జనరల్ మాథ్యూ రిడ్జ్వే యుద్ధవిరమణ సంభాషణలకు ఆదినుంచీ కూడా పడేపడే వ్యాఘాతాలు కల్పిస్తూ వచ్చారనీ, అమెరికాలోని పాలకవర్గాలకు స్వాడుంబడిక పదరక పోవటమే అభిమతం కాబట్టి వారున్నూ రిజ్వేకు ఈ వ్యవహారంలో ముద్దతు ఇస్తూ వచ్చారనీ, విషిన్స్కీ ఆరోపించారు. యుద్ధఖైదీలకు "స్వేచ్ఛ" అంటూ లేనప్పుడు స్వదేశానికి తిరిగి పోవడమూ మానడమూ అనేది వారి నిర్ణయానికి వదలి వేయాలనడం ఏమాత్రమున్నూ తర్క సహం కాదు. పరేకదా న్యాయసమ్మతం అంతకు మునుపేశారనీ, యుద్ధఖైదీలను తమ వద్ద వుంచుకొని అదనురాగానే సైనా రహస్యలబాద చేశారోనా కర్యలకు వారిని పురికొల్పాలన్నదే ఈవాదాన్ని అవలంబించడంలో ఐక్యరాజ్యాల ఈప్సితార్థంఅనీ, రష్యను ప్రతినిధి అన్నారు అయితే కారణాల చేత కొరియా సమస్యా పరిష్కారానికి మెక్సికో పేరూలు చేసిన ప్రతిపాదనలకూడా తమకు అంగీకారయోగ్యాలుకావని విషిన్స్కీ స్పష్టం చేశారు ఆయన ఈఉపన్యాసానంతరం రాజకీయ కమిటీ సమావేశం వాయిదా వేయబడింది రష్యనుప్రతినిధి దాఖలుచేసిన పైతీర్మానానికి ఇండియా ఒక సవరణను ప్రతిపాదించగలదని తెలుస్తున్నది

న్యాయతః ఆలోచిస్తే యుద్ధఖైదీల విషయంలో రష్యా అవలంబించిన వైఖరి సమర్థనీయమే అయినా దీనిని కేవలం న్యాయశాస్త్ర దృష్టితో ఆలోచించడం కూడదనీ, వ్యక్తుల యిష్టానిష్టాలకు కూడా కొంత చోటంటూ ఇవ్వాలనీ భారత ప్రతినిధి వర్గం అభిప్రాయ పడుతున్నది తాము ప్రతిపాదించబోయే సవరణను గురించి ఎ కె కృష్ణమీనన్ గారు త్వరలో రష్యన్ ప్రతినిధితో సంప్రతింపులు జరపగలరని తెలుస్తున్నది ఇండియా ఈ కొరియా సమస్యా పరిష్కారానికి తాను స్వయంగా ఒక ప్రత్యేక తీర్మానాన్ని తయారు చేస్తున్నది, ఏవో కొన్ని కారణాంతరాలవల్ల ఈ తీర్మానరచన యింకా పూర్తికానట్టు తెలుస్తున్నది

నాయకుల ఐకమత్యసాధనకు ప్రాయోపవేశాలు మార్గంగాదు

ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారి ప్రకటన

మద్రాసు, నవంబరు 11 "ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు మద్రాసులో చేసిన తీర్మానం ప్రాతిపదికగా సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ఆంధ్ర నాయకులలో ఐకమత్యాన్ని సాధించడానికి మేము సిద్ధంగా వే ఉన్నాము ఈ పని కేకాన్ని కమ్యునిస్టేతరులు ఏర్పాటుచేస్తే మేము హాజరుగా వడానికి ఆక్షేపణ లేదు సామరస్య సాధనకు ఒకవంక యత్నాలుచేస్తూ, ఉపవాసాలు సత్యాగ్రహాలు అని బెదరింపులు మరొకవంక సాగిస్తూ ఉండటం ప్రశాంతంగా, సమరసంగా ఈ సమస్యను పరిష్కారం చేయడానికి తోడ్పడదని విన్నవిస్తున్నాను" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు ఢిల్లీలో జరిగిన కాంగ్రెసు కార్యసంఘ సభకు హాజరై ఇవాళ విమానంలో మద్రాసు వచ్చిన తర్వాత ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు

సంజీవరెడ్డిగారు ఇల్లా అన్నారు "మద్రాసును కనీసం ప్రత్యేక రాష్ట్రపెయ్యాలని మేము సూచించాము ఆంధ్ర నాయకులు ఐకమత్యాన్ని సాధించాలంటే ప్రశాంతమైన వాతావరణం అవసరం వుపవాసాలు, సత్యాగ్రహాలు చేస్తామని, సామరస్యానికి యత్నిస్తామనడం ఒకదానికొకటి పొసగదు మనం ముందు మనలో ఏకీభావాన్ని సాధించుకోవాలి తర్వాత తమిళులతో సఖ్యం కుదుర్చుకోవాలి భారత ప్రధాన మంత్రితో వ్యవహరించాలి మా రాయబారాలు సఫలమైనా, విఫలమైనా ఢిల్లీలో ప్రాయోపవేశం తప్పదని స్వామి సీతారాంవంటి పెద్దలు చెప్పడం విచారకరం ఆంధ్ర నాయకులలో ఐకమత్యాన్ని సాధించడానికి వారు హృదయపూర్వకంగా యత్నించవలిస్తే కొంత కాలంపాటు ఢిల్లీయాత్రను, సత్యాగ్రహాని ప్రాయోపవేశాన్ని విరమించామని వారు ప్రకటించాలి లేకపోతే ఉద్రేకపూరితే వాతావరణంలో ఏకార్యమూ జయప్రదంగా కొనసాగించడం సాధ్యపడదు ఈ విషయాన్ని స్వాములవారు మరీమరీ విమర్శ చేసుకొని ఆంధ్ర నాయకుల సఖ్యతకు తోడ్పడాలని కోరుతున్నాను"

ద్విభాషా ప్రాంతాల్లోని కాంగ్రెసు సంఘాలు

ద్విభాషాప్రాంతాల్లోని కాంగ్రెసు సంఘాలను గూర్చి అడిగ్గా సంజీవరెడ్డి గారు ఇల్లా అన్నారు - "కాంగ్రెసు సంఘం ఒక రాష్ట్రానిది ప్రభుత్వం మరొరాష్ట్రానిది అయినచోట ఒరిస్సా, బీహారు, బెంగాల్ రాష్ట్రాల్లో ఈ చిక్కు వచ్చింది మద్రాసు ఇప్పుడు ఏకరాష్ట్రంగా ఉంది గనుక ఈ చిక్కు లేదు బరంపురంలో వాల్గులతుల జనాభా వుంటే వల్గురు మొత్తం ప్రతినిధులు పంపవలసి ఉందనుకోండి ఒరిస్సావారు ఇద్దర్ని, ఆంధ్రులు యిద్దర్ని పంపడంకోక వారు వల్గుర్ని, వీరు వల్గుర్ని పంపుతున్నారు ఇందువల్ల ప్రతినిధుల సంఖ్య జనాభా నిష్పత్తికి మించి ఉంటోంది ఈ సారికి ఎన్నికలైపోయినందున ఇప్పుడు ఏమీ బాధలేదు.

"కాంగ్రెసుసంఘాల పరిహద్దులు ఆయారాష్ట్ర ప్రభుత్వాల పరిహద్దులకు అనుసరించి ఉండాలని సర్వాత్మనా తీర్మానించబడింది. అయితే మొత్తం రాష్ట్రాల నిర్మాణం పరిశీలనలో ఉన్నందున ఆయారాష్ట్ర ప్రభుత్వాల పరిహద్దులు నిర్ధారణ అయ్యేవరకు ఈ నిర్ణయాన్ని అమలు జరపడానికి కాంగ్రెసు కార్యసంఘం వారు వాయిదా వేశారు"

హైద్రాబాదు కాంగ్రెసు

"తర్వాత కార్యసంఘంవారు హైద్రాబాదు కాంగ్రెసు తేదీలను ఖాయపరిచారు ఈసారి కాంగ్రెసు కార్యసంఘం ఢిల్లీలో డిసెంబరు 30 వ తేదీన జరుగుతుంది. మళ్లీ జనవరి 14, 15 తేదీలో హైద్రాబాదులో కాంగ్రెసు కార్యసంఘం జరుగుతుంది 15-16 తేదీల్లో విషయ నిర్ణయసభ 17-18 తేదీల్లో బహిరంగ సమావేశం జరుగుతాయి 19 వ తేదీ మళ్లీ కార్యసంఘం జరుగుతుంది."

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షత

"ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికకోసం ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షు ఎన్నిక డిసెంబరు 22 వ తేదీన జరుగుతుంది నూత్న అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతుందని ఆశిస్తున్నాను. డిసెంబరు 22 వ తేదీన కొత్త అధ్యక్షునికి నా అధికారాన్ని అప్పగించి వెళ్లిపోతాను".

రాష్ట్ర కాంగ్రెసు-రాష్ట్ర ప్రభుత్వాలు

"కాంగ్రెసు కార్యసంఘ సభలో రాష్ట్రప్రభుత్వాలకు, రాష్ట్ర కాంగ్రెసులకు ఉండవలసిన సంబంధం గూర్చి కూలంకషంగా చర్చజరిగింది, ఈ విషయమై ఆయా రాష్ట్రకాంగ్రెసులూ రాష్ట్ర ముఖ్యమంత్రులు తెలిపిన అభిప్రాయాలను కార్యసంఘంవారు పరిశీలించారు నెలలో రెండునెలలకొక పాలి రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గమూ ప్రభుత్వ నిర్వాహకులు ఒకతోటసమావేశమై వారు అవలంబించిన విధానాలను గూర్చి చర్చించి సామరస్యంతో వ్యవహరించాలని నిర్ణయించబడింది అయితే పన్నుల బిల్లులను గూర్చి అసెంబ్లీలో ప్రవేశపెట్టాక చర్చిపవచ్చు నన్నారు

రాష్ట్ర ప్రభుత్వాలకు, రాష్ట్రకాంగ్రెసు సంఘాలకు ఇప్పటికన్న ఎక్కువ సన్నిహిత సంబంధం ఉండాలని వ్యక్తం చేయబడింది"

"తర్వాత కార్యసంఘంవారు బీహారు కాంగ్రెసు సభ్యత్వ తగాదాలను పరిశీలించారు. సభ్యత్వపు చందాల వ్యవహారాలు చూసుకొన ఇప్పుడు జరుగుతూన్న ఎన్నికలు సాగించడానికి తర్వాతి అక్రమాలుఉన్న ఎన్నికలను రద్దు చేయడానికి నిర్ణయించబడింది"

అధ్యక్షుని కార్యక్రమం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు ఇవాళ రాత్రి బయలుదేరి తాడ్పత్రి వెడుతున్నారు 14 ఉదయానికి తిరిగి వస్తారు 15 రాత్రి బయలుదేరి జగ్గయ్యపేటలో జరిగే నందికొండ సమావేశానికి హాజరుఅవుతారు 17 న మదరాసు వస్తారు 19 వ మద్రాసులో బయలుదేరి కౌన్సిల్ ఆఫ్ స్టేట్ సమావేశానికి హాజరుఅవడానికి ఢిల్లీ వెడతారు.

కృష్ణాప్రాజక్టుల పరిశీలనకు హైద్రాబాద్, మద్రాసు, ఢిల్లీ ఇంజనీర్ల సమావేశం

నందికొండ, సిద్ధేశ్వరం, పులిచింతలపై చర్చ

హైద్రాబాదు ముఖ్యమంత్రి రామకృష్ణ రావుగారు ఇటీవల కర్నూలులో ప్రసంగిస్తూ తమ ప్రభుత్వం ఖోస్లాకమిటీ నివేదికను అంగీకరించినట్లు ప్రకటించటంవల్ల హైదరాబాద్ ప్రభుత్వం నందికొండ విషయమై శ్రద్ధవహించినదన్న సంగతి తెలిసి ఆంధ్రులకు సంతోషం కలిగిస్తున్నది అయితే మద్రాసుప్రభుత్వం కూడా ఖోస్లాకమిటీ నివేదికను పూర్తిగా ప్రతిఘటించటం లేదనీ, ఇంజనీర్ల సమావేశంలో కృష్ణా పెన్నార్ ప్రాజక్టును తిరిగి పరిశీలించవలసిందిగా కోరవచ్చుననీ భావించబడుతున్నది అయితే ఈ సూచనచేసే అవకాశం కూడా సన్నగిలిపోతున్నదని ఒక అధికారవర్గం సూచించారు

హైదరాబాద్ ముఖ్యమంత్రి వివరణ

జాతీయ అభివృద్ధిసంఘ సమావేశం సందర్భంలో హైద్రాబాద్ ముఖ్యమంత్రి రామకృష్ణ రావుగారు ఇక్కడకు వచ్చారు ఆయన్ను ఆంధ్ర పత్రిక ప్రతినిధి కలుసుకుని ఖోస్లా కమిటీ నివేదికపై మద్రాసు, హైదరాబాద్ ప్రభుత్వాలకు అభిప్రాయ భేదాలు ఏమయినా వున్నవా అని అడిగ్గా, ఈ ప్రభుత్వాలకు తగాదాలు రాగలవని ఇప్పుడు ఊహించవలసిన అవసరం లేదని అన్నారు తాను కర్నూలులో చేసిన ప్రసంగంమీద విశదీకరించటానికి ఆయన నిరాకరించారు

అయితే యింతవరకూ ఎవ్వరూ ఖోస్లా కమిటీ నివేదికను ప్రతిఘటించాటానికి ప్రయత్నించలేదనీ, హైదరాబాద్ ప్రభుత్వం ఖోస్లా కమిటీ సూచనలను అంటే నందికొండ మొదలైన ప్రాజక్టులను—అమోదించిందనీ ఆయన స్పష్టపరిచారు

ఖోస్లానివేదికలో కృష్ణాలోయ పథకం

ఖోస్లాకమిటీ సూచించిన కృష్ణాలోయ పథకానికి 180 కోట్ల రూపాయలు ఖర్చుఅవుతుంది. ఇందులో 33 కోట్ల రూపాయలను హైదరాబాద్ భరించాలి ఇందులో ప్రతిపాదించబడ్డ ప్రాజెక్టులకాక అదనంగా కృష్ణ నీరు ఉండదు హైదరాబాదు కృష్ణ నీటిలో నూటికి 28 వంతులు వాడుకోవచ్చును

ఒకవేళ మద్రాసుప్రభుత్వం కృష్ణాలోయ ప్రణాళికకు (నందికొండ సిద్ధేశ్వరం, పులిచింతల ప్రాజెక్టులు) అంగీకరించకపోతే, హైద్రాబాదు ప్రభుత్వము తాను విడిగా నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవచ్చును దీనికి 40 కోట్ల రూపాయలు పెట్టవలసి ఉంటుంది రామకృష్ణరావుగారి కర్నూలుప్రసంగం ఈ విషయంలో ఆంధ్రులకు ధైర్యాన్ని కలిగిస్తున్నది

సిద్ధేశ్వరం కన్నా కృష్ణా - పెన్నార్ కింద ముంపు హెచ్చు

కృష్ణా పెన్నార్ ప్రాజక్టు నిర్మిస్తే హైదరాబాద్ లోని కొల్లాపురం, అలంపుర తాలుకాలలో దాదాపు 75 గ్రామాలు మునిగిపోతవని పాఠకులకు తెలిసిఉన్నది కృష్ణా పెన్నారు ప్రాజెక్టుకు పరిమిత స్వరూపమయిన సిద్ధేశ్వరం కింద అంతకన్నా ఎక్కువగ్రామాలు మునిగిపోతవి హైదరాబాద్, మద్రాసులు రెండింటికీ ఉపయోగపడే కృష్ణ ప్రాజక్టు నొకదానిని ప్లానింగ్ కమిషన్ పంచవర్ష ప్రణాళికలో జేర్చి ఉంచింది అందువల్ల నిర్మాణానికి మొదలుపెట్టేముందు కృష్ణాలోయ పథకపు వివరాలను పూర్తిగా తెలుసుకోవటం, కృష్ణానదికి గోదావరినీటిని తీసుకువెళ్లటానికి గల అవకాశాలను పరిశీలించటం మొదలైనవి చేయవలసి వుంటుంది

సమితికార్యదర్శిపదవికి ట్రిగ్వీలీ రాజీనామా

న్యూయార్క్, నవంబర్ 10 ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వీలీ నేడు తన పదవికి రాజీనామా యిచ్చారు ఈయన ఈ పదవిలో 6 సంవత్సరాలుపాటు ఉన్నారు

తాను ఇంతకు ముందే రాజీనామా చేయదలచుకున్నానని, అయితే కొరియా పరిస్థితినిపట్టి పదవిలో ఉండవలసివచ్చిందనీ, ఇంక అగ్రరాజ్యాలు అయిదింటికీ సమ్మతమైన వ్యక్తే సమితి కార్యదర్శిగా ఉండటం అవసరమనీ ఆయన నేడు సమితి సర్వసభ్య సమావేశంలో ప్రకటించారు

ఈ రెండవసారి కార్యదర్శిగా ఎన్నిక అయినప్పుడు సోవియట్ యూనియన్ తీవ్రంగా ప్రతిఘటించి ఉన్నది

సర్వసభ్య సమావేశం కొత్త కార్యదర్శి ఎన్నికను తన చర్చనీయాంశాల్లో చేర్చుకోవాలని ఈ సూచించగా, అధ్యక్షుడు లెస్టర్ పియర్సన్ అంగీకరించారు.

తన రాజీనామా వ్యక్తిగత కారణాలవల్ల చేసినదనీ, దానిని ఆమోదించుకొనకపోతే పరిశీలించడానికి సిద్ధమనీ ఆయన అన్నారు

ట్రిగ్వలీ పదవి 1954 వరకూ ఉంటుంది 1951 లో అతడిని తిరిగి కార్యదర్శి పదవికి ఎన్నుకొనటం జరిగింది మొదటితడవ మాత్రం కార్యదర్శి పదవికి 5 సం॥ ల పరిమితి ఇవ్వబడ్డది.

కొరియాలో మిత్రసేనల జోక్యాన్ని ఈ గట్టిగా సమర్థించారు రెండవసారి ఎన్నికను సోవియట్ యూనియన్ ప్రతిఘటించింది ఎన్నికయి నప్పటినుంచీ ఆయన్ను కార్యదర్శిగా గుర్తించగ,ఆయన ఉనికి నేడు నేడేనని వ్యవహరించింది

ఖోస్లాకమిటీ నివేదికను వెంటనే ప్రచురించాలి

ప్లానింగ్ శాఖమంత్రికిపార్లమెంటుసభ్యులవిజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 11 నందికొండ ప్రాజెక్టు విషయమై ఖోస్లా కమిటీ యిచ్చిన సలహాలను అమలు చేయరనే భీతి ప్రజలలో బాగా వ్యాపించివున్నదని, పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు నలుగురు కొత్తా రఘురామయ్య, ఈ ఎస్ విశ్వనాథ రెడ్డి, గంగాధర శివ (మద్రాసు) జా॥ సురేశ్ చంద్ర (హైదరాబాదు) గారలు ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాగారికి విన్నవించారు నివేదికను వెంటనే ప్రచురించాలని కోరారు. 'అక్రమం జరగనివ్వము న్యాయం జరిగేటట్లు చూస్తాము' అని నందాగారు రాయబారులకు హామీ యిచ్చినట్లు ఈ రాయబార వర్గంవారు ఒక ప్రకటనలో చెప్పుతున్నారు.

డా॥ రాజేంద్రప్రసాద్

అలహాబాదు, నవంబర్ 11 అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్ పరివార సమేతంగా లక్నోనుండి విమానంలో నేటి ఉదయం యిక్కడికి వచ్చారు యిక్కడ వారు నాలుగు రోజులు వుంటారు ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ మున్షీ, వారి పత్ని శ్రీమతి లీలావతి మున్షీ అధ్యక్షునితో కూడా వచ్చారు

మైసూరు క్షామనివారణకు రు. 26 కోట్ల పథకం

బెంగుళూరు, నవంబరు 10 కోలారు, చిత్తదుర్గం, తుంకూరు జిల్లాలలో కరువు కాటకాలను శాశ్వతంగా నిర్మూలించుటకై తాము తయారుచేసిన 26 కోట్ల రూపాయల శాశ్వత ప్రణాళికనాని మైసూరు ప్రభుత్వంవారు ఇక్కడి మేధావులపరిశీలనకై భారత ప్రభుత్వంవారు నియమించిన విచారణ సంఘానికి అందజేశారు.

యస్ వి. రామమూర్తిగారి రాయకత్వాన వచ్చిన ఈ సంఘంవారు ఇక్కడి మేధావులు ప్రాంతాల నన్నిటినీ సావధానంగా పరిశీలించి వచ్చారు

రవిన్యాయమంత్రి కడిదాళ్ మంజప్పగారు ఈ సంగతిని ఇవాళ పత్రికా విలేఖరులకు చెప్పుతూ, ఈ ప్రణాళికకు కావలసిన మొత్తాన్ని గ్రాంటుగానైనా సరే, అప్పుగానైనా సరే ఇమ్మనీ, పనిగడువుకోవడం ప్రధానం కాబట్టి తమకు ప్రస్తుతం కావలసిందల్లా డబ్బనీ, అది యెలా ఇచ్చినా సరేననీ కోరినట్లు కూడ ఆయన చెప్పారు.

చలికాలం వస్తూంది!
కవిరాజ్ యస్. యస్. సేన్ గారి
గొప్ప రక్తవృద్ధి ఔషధము
అమృతవల్లి కషాయము
సేవించి మీ రక్తమును క్రమపరుచుకొనుడు
ఇది రక్తమును అభివృద్ధిపరచి, పాలిపోవుట, గజ్జి, గడ్డలు, బాతము, కీళ్లనొప్పులు, చర్మవ్యాధులు పోగొట్టి పరిపూర్ణారోగ్యము నిచ్చును వ్యాధినుండి కోలుకొనువారికి, నీరసించి యున్నవారికి మిక్కిలి ఉపయోగకారి.
కవిరాజ్ యస్. యస్. సేన్ గారి
దశమూలారిష్ట
అతిశ్రమతులైన శరీర, పరమల బలహీనతకు, అధిక శారీరక, మానసిక ప్రయాసవలన కలిగిన మాంద్యమును పగ్గెరాలకు మిక్కిలి ఉపయోగకరమైన పుష్టికర ఔషధము.
కవిరాజ్ యస్. యస్. సేన్ & కంపెనీ లి.
18/1 & 19, లోయర్ చిట్పూర్ రోడ్డు, కలకత్తా-1

సవరైన ప్రధానితో నెహ్రూ ఉత్తరప్రత్యుత్తరాలు

న్యూఢిల్లీ, నవంబర్ 10 కొరియా శ్రమిష్టంభనను పరిష్కరించే విషయమై భారత ప్రధాని నెహ్రూ సవరైనా ప్రధాని డా॥ ఎన్ లైతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారని తెలియవచ్చినట్లు పి టి ఐ రాజకీయ విలేఖరి తెలియజేస్తున్నాడు

కొరియాసమస్య త్వరలోనే పరిష్కారమై శాంతి ఏర్పడాలని అగ్రరాజ్యాలలో అనేకం అభిప్రాయం ప్రకటించినదనీ, ఇటీవల పండిత నెహ్రూ విలేఖరుల గోష్ఠిలో దీనినే సూచించారనీ ఇక్కడ భావించబడుతున్నది

యుద్ధఖైదీలను విడుదలచేయటం జరిగితే వారి మీద మొదట పట్టుకున్న వారికి ఎటువంటి అధికారమూలేదని నిర్దేశిస్తున్న జెనీవా అంతర్జాతీయ నియమాన్ని అనుసరించి ఖైదీలపరిటా జరగాలని చైనా వాదిస్తున్నది. అయితే చైనా గానీ, అమెరికాగానీ ఈ జెనీవా ఒప్పందంపై సంతకాలు చేయలేదు.

నాయకులకు విజ్ఞప్తి

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి గారు ఆంధ్ర నాయకులకు ఈ క్రింది విజ్ఞప్తి చేశారు

"ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి ఆంధ్ర నాయకులలో ఐకమత్యాన్ని సాధించడానికి మేము సిద్ధంగా వే ఉన్నాము ఈ పని కేకాన్ని కమ్యునిస్టేతరులు ఏర్పాటుచేస్తే మేము హాజరుగా వడానికి ఆక్షేపణ లేదు సామరస్య సాధనకు ఒకవంక యత్నాలుచేస్తూ, ఉపవాసాలు సత్యాగ్రహాలు అని బెదరింపులు మరొకవంక సాగిస్తూ ఉండటం ప్రశాంతంగా, సమరసంగా ఈ సమస్యను పరిష్కారం చేయడానికి తోడ్పడదని విన్నవిస్తున్నాను"

కృష్ణా పెన్నారును పునః పరిశీలించాలని రాష్ట్రప్రభుత్వం కోరే సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 11 ఖోస్లాకమిటీవారు సిఫార్సు చేసినట్లుగా, నందికొండ, సిద్ధేశ్వరం, పులిచింతల ప్రాజెక్టుల పరిశీలన విషయమై చర్చించటానికి హైదరాబాద్, మద్రాసు, భారతప్రభుత్వాల ఇంజనీర్లు నవంబర్ మూడోవారంలో ఢిల్లీలో సమావేశమవుతున్నారు ఈ చర్యావ్రుత్తులు ఖోస్లా కమిటీ అధ్వర్యాన జరుగుతవి

గంటల పంచాంగం

నందన సం॥ కార్తిక బ॥ దశమి 1952 సం॥ నవంబరు 12 బుధవారం బ॥దశమి ప 8-35 పూర్వాభాద్ర ప 8-20 వర్జ్యం రా 11-14 ల 12-59 కు
బ॥ ఏకాదశి నవంబరు 13 గురువారం శు॥ ఏకాదశి సా 5-26 ఉత్తర సా 5-41 వర్జ్యం రా 2-42 ల 4-25 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు చేయని దుష్టకార్యమును పరిపక్వమగు శ్రద్ధతనంబుతో తగిన ఔషధంబు నవిచేయుటయిని పథ్యయుక్తమగు పరమపర్యుపరమాంతెలవ (మహాభారతము)

నందన సం॥ కార్తిక బ॥ దశమి
బుధవారం

చేనేత రక్షణ

మిల్లుబట్టపై గజానికి మూడు పైసలు సెస్సు వసూలు చేసి ఖాదీ, చేనేత పరిశ్రమ రక్షణకు ఒక నిధిని ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించింది. చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించవలసిన అవసరం ఉన్నదని కేంద్రప్రభుత్వం ఇదివరకే గ్రహించి యున్నప్పటికీ, పట్టి రక్షణ సమకూర్చడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఇదే మొదలు. మద్రాసు ముఖ్యమంత్రి కాజాగోపాలాచారిగారు చేనేత పరిశ్రమకు ప్రోత్సహకులను, నేతలను ప్రత్యేకించాలనిసూచించినప్పట్నుంచీ చేనేత పరిశ్రమ రక్షణ సమస్య దేశంలోని అన్ని వర్గాల దృష్టినీ ఆకర్షించినది. కేంద్రప్రభుత్వం మొనకటి జులోచనలను అమలు జరపడం గురించి ఎక్కువ శ్రద్ధ వహించింది. బట్టల మిల్లుల సంఘాలవారు చేనేత పరిశ్రమ రక్షణకు అనేక పథకాలను సూచించిరి. కాని అటు మిల్లు యజమానులుగాని, ఇటు కేంద్ర ప్రభుత్వంగాని మద్రాసు ముఖ్యమంత్రిసూచనను అంగీకరించలేదు.

నేతలు, కోతకులు నేతను పూర్తిగా చేనేత పరిశ్రమకు వదలివేసిన వినియోగదారులకు రక్షణ లేకుండా పోతుందనీ, ఈ పక్షం బట్టతక వివాదాస్పదంగా మారిగి పోగలదనీ కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల మంత్రి అభిప్రాయ పడ్డారు. ఇది మిల్లు యజమానులపట్ల పక్షపాతం చూపడమని మద్రాసు ముఖ్యమంత్రి చేసిన విమర్శతో మేము ఏకీభవించజాలము. చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించాలని వాదాపు అయిదు సంవత్సరాలుగా మేము హెచ్చరిస్తూనే వున్నాం. కొన్నిచోటలకు మూలధనపట్టు అయిదు సంవత్సరాలుగా పెరిగి పోగలదనీ కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల మంత్రి అభిప్రాయ పడ్డారు. ఇది మిల్లు యజమానులపట్ల పక్షపాతం చూపడమని మద్రాసు ముఖ్యమంత్రి చేసిన విమర్శతో మేము ఏకీభవించజాలము. చేనేత పరిశ్రమ రక్షణ కల్పించాలని అనేక సంవత్సరాల్లో సూచించి వున్నాం. కేవలం కొన్ని శతాబ్దాల బట్ట ఉత్పత్తిని చేనేతకు ప్రత్యేకించడంవల్ల ఈరక్షణ సమకూరదనీ, మిల్లులవారు ఇట్టి కేటాయింపును ఇతర మార్గాల అవలంబించి నిరర్థకం చేయగలరని మిల్లు పరిశ్రమ సాధన సంపత్తిని తెలుసుకొన్న వారందరూ గ్రహించగలరు.

అయితే మద్రాసు అసెంబ్లీ క్రిందటివారం "రంగుచీరలను అంధధోవతులను" చేనేతకు కేటాయింపాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. ఈ తీర్మాన అంతర్యాన్ని ఉద్దేశ్యాన్ని మాత్రమే కేంద్ర ప్రభుత్వం అంగీకరించవచ్చునని ప్రధానమంత్రి, పరిశ్రమల మంత్రి ప్రసంగాలను బట్టి గ్రహించవచ్చును. చేనేత పరిశ్రమ దుర్గతి తక్షణం తక్షణం జరుగవలసింది నిలవవుండిపోయిన బట్టు విడుదల అని ప్రధానమంత్రి నెహ్రూ స్పష్టంచేశారు. ఈ రాష్ట్రంలోనే దాదాపు మూడులక్షల మంది దుర్భరస్థితిలో చేనేతబట్ట నిలవవుండిపోయింది. ఈ పరకు విడుదలకు రాష్ట్రప్రభుత్వం ఇంత పరకూ ఎట్టి దర్యాప్తూ తీసుకోలేదు. ఈ పరకు విడుదల కాకుండా మద్రాసు ముఖ్యమంత్రి ప్రతిపాదన మేరకు కొన్ని రకాలబట్టను కేటాయించి అవలు సమస్య పరిష్కారం కాకపోగా మరొక క్రొత్త సమస్య ఉత్పన్నం కాగలదు.

కేవలం అంధుధోవతులను, రంగు చీరలను మాత్రమే తయారు చేయడంపై చేనేతపరిశ్రమ దాని సాధనసంపత్తిని వినియోగించిన, ఇతర రకాల బట్ట తయారును పూర్తిగా మానివేయడం జరుగుతుంది. ప్రజల అభిరుచులు, అవసరాలు ఎప్పటికీ నిలకడగా, స్థిరంగా వుండగలవనే భావంతో మద్రాసు ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదన కొంత కాలానికి చేనేత పరిశ్రమ అభివృద్ధికే ప్రతిబంధకం అవుతుంది. రాజగోపాలాచారిగారి ప్రతిపాదన ప్రజలదృష్టిని తక్షణావసరాలనుండి మరల్చడానికి మాత్రమే ప్రధానంగా ఉపయోగపడుతుంది - చేనేత పరిశ్రమ రక్షణవిషయంలో పీడితంత శ్రద్ధ వుండిన రాష్ట్రంలో నిలవ వుండిపోయినవరకు విడుదలకు వీరు తీసుకున్న ధైర్యం ఏమిటి? ఆదర్శాలు ఎంతవరకు ఫలించినవి?

కేంద్ర ప్రభుత్వానికు యథార్థానికి చేనేత పరిశ్రమ రక్షణ కార్యత్వతను పూర్తిగా స్వీకరించవలసియున్నది. మిల్లుబట్టపై సెస్సు విధించినంత మాత్రాన, ఖాదీ చేనేత పరిశ్రమను సహాయక నిధిని ఏర్పాటు చేసినంత మాత్రాన కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించజాలదు. మొత్తంగా కొన్ని నెంబర్ల బట్టనే తను పూర్తిగా చేనేత పరిశ్రమకు కేటాయించాలి. ఆ నెంబరు నూలు కాకగా చేనేత ఖాదీకి లభించవలసియాలి. తయారైనబట్ట విక్రయానికి కొన్ని కార్యాలు కల్పించాలి. ఈ కార్యతలను కేంద్రప్రభుత్వం నిర్వర్తించినవాడు చేనేత పరిశ్రమకు స్థిరమైన రక్షణ లభించగలదు. పరిశ్రమ అభివృద్ధికి పారిశ్రామికులు కళాకౌశలాన్ని, నిర్మాణశక్తిని వినియోగించడానికు మద్రాసు ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తితో మేము ఏకీభవించజాలము. చేనేత పరిశ్రమ రక్షణ కల్పించాలని కాదాపు అయిదు సంవత్సరాలుగా మేము హెచ్చరిస్తూనే వున్నాం. కొన్నిచోటలకు మూలధనపట్టు అయిదు సంవత్సరాలుగా పెరిగి పోగలదనీ కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల మంత్రి అభిప్రాయ పడ్డారు. ఇది మిల్లు యజమానులపట్ల పక్షపాతం చూపడమని మద్రాసు ముఖ్యమంత్రి చేసిన విమర్శతో మేము ఏకీభవించజాలము. చేనేత పరిశ్రమ రక్షణ కల్పించాలని అనేక సంవత్సరాల్లో సూచించి వున్నాం. కేవలం కొన్ని శతాబ్దాల బట్ట ఉత్పత్తిని చేనేతకు ప్రత్యేకించడంవల్ల ఈరక్షణ సమకూరదనీ, మిల్లులవారు ఇట్టి కేటాయింపును ఇతర మార్గాల అవలంబించి నిరర్థకం చేయగలరని మిల్లు పరిశ్రమ సాధన సంపత్తిని తెలుసుకొన్న వారందరూ గ్రహించగలరు.

కేంద్ర ప్రభుత్వం మిల్లుబట్టపై విధించే సెస్సువల్ల వసూలయ్యే అరు కోట్ల రూపాయల నిధితో నూలు మిల్లుల స్థాపనకు, చేనేత పరిశ్రమను ఆధునిక పద్ధతులపై పునర్నిర్మించేందుకు దీర్ఘకాలిక పథకాన్ని తయారు చేసి, పారిశ్రామికులకు ఆధునిక పరికరాలను సమకూర్చవలెను. అప్పుడే ఈ నిధి సార్థకమగును.

కొళాయి ధార



పార్లమెంటు శీతకాల సమావేశం ప్రారంభమైంది —(నేషనల్ హెరాల్డు)

పనికిరాని బొమ్మలతో పిల్లలను పాడుచేస్తున్నాం

ఇప్పుడు ఏ ప్రాంతంలోనూ చిన్న ప్లాస్టిక్ వస్తువులమీద మోజు యెక్కువగా వుంది, అంతియెందుకు ఎంతైయేళ్ళ కళా మూర్తి ఒకాయన 'ప్లాస్టిక్‌లో పక్కవిత్తీ పెట్టు యింకా మూ రెక్కట్లో కి ధారాలేదు కాబ్బోలు" అంటూ వాకబు చేస్తూ వుంటే మా ప్లాస్టిక్ మోజు ఎంతవరకూ వ్యాపించివుందో వూహించవచ్చు!

మరి ఇంత తీరని కుంగేమాట ఒక్కటే వొక్కటివుంది ప్లాస్టిక్ బిబ్బన్‌లూ, ప్లాస్టిక్ తుస్సర్లూ ఇంత వరకూ పగుసుకొ తిన్న స్త్రీహృదయం ప్లాస్టిక్ చీరలకోసం ప్రాకులాడ కేడమని!

పిల్లలకోసం ఏవైనా ఆటవస్తువులు కొందామని బజారుకువెళ్ళి కనబడితే! అవి చూడటానికి రంగురంగులతో మిలమిలా తళతళాడుతూ మాడడానికేమో కంటికి ఇంపుగావుంటాయ్ చిన్న టెలిఫోన్ బొమ్మలు మొదలు కొనికత్తులు, తుపాకులు, మరఫిరంగుల వరకూ ఏవిబడితేవి అవి ప్లాస్టిక్‌లో కనబడుతూ వుంటవి.

ఆ యాటవస్తువులను చూచిన అడపిల్లలూ కుర్రపిల్లలూ "నాన్నా నాన్నా, అదికావాలి ఇదికావాలని ఉత్సాహంగా అడుగుతారు; తల్లి తండ్రులు జాతీయ పిల్లలకు కొనియిస్తారు

ఇంతకూ ఆ యాటవస్తువుల మనకడ గాని ఆకర్షణగాని ఒక్కటుంటాయేమో! తుక్కుతుక్కులో అని ముక్కలై జాపురూపాలు లేకుండా పిల్లలు వాటినుంచి మొట్టమొదటి అవకాశంగాని దొరికినంగాని దూరదుడుకా విరిగి పూరుకుంటాయ్!

శేకపోతే ఈ ప్లాస్టిక్ ఆటవస్తువుల పిల్లలకని కొనియిచ్చిన తల్లి తండ్రులు-బజారునుంచి యింటికి వెళ్ళేదారే వాటిని పిల్లలచేతుల్లో వుండనిచ్చి అ తరవాత లాక్కుని అద్దాల బీరువాలల్లో వుంచి తాళాలుపెట్టి వచ్చేస్తారు. దీనిని బట్టి వీటిని కొన్న తల్లి తండ్రులు అవి లాక్కున్నవుల్లను పిల్లలకోసంగాక తమకోసమే కొనుక్కున్నారని తెలుస్తుంది అర్థమేమూ తేలుకుండా అవతవుతు!

* * *

ఈమధ్య సెంట్రల్ స్టేట్స్ ట్రేడింగ్ స్కూల్లో బాలబాలికలకు సంబంధించిన పుస్తకాలు, బొమ్మలు మొదలైనవి ప్రదర్శితమైనాయి. వాటిలో ముఖ్యంగా విజ్ఞానదాయకమైన కొన్ని అమెరికన్ ఆటవస్తువులు యెక్కువగుండిని ఆకర్షించాయి జాతీయ విజ్ఞానాన్ని పర్యవేక్షించే బాలబాలికలు వాళ్ళంతా వాళ్లు అలవరచుకోవడానికి యీ బొమ్మలు సహాయపడతాయని బాలవిజ్ఞాన పరిశీలకులు ప్రతిపాదిస్తున్నారు.

* * *

ఇక్కడ మన దేశంలో-ముఖ్యంగా తెనుగుదేశంలో-వొక క్రమమైన పద్ధతిలో కాకపోయినా బాలవిజ్ఞానదాయకమైనవి యంత్రాలు జరుగుతూ వుండడం మెచ్చుకోదగ్గదే

దేశంలో బాలసంఘాలు ప్రోత్సాహిస్తున్నాయ్

పిల్లలకోసం ప్రత్యేక ప్రచురణలు వస్తున్నాయ్

ఇదంతా సంతోషదాయకమే గాని యీ యంత్రాలన్నీ ప్రత్యేకమైన శాస్త్రీయపద్ధతులమీద జరిగితే చాలా బాగా వుంటుంది

* * *

ఆ మధ్య ఆంధ్ర వారపత్రిక దసరా బొమ్మల పండుగ సందర్భంలో పిల్లల కోసమని ప్రత్యేక సంచిక తెలువరించింది సంచికలోని కథలు, పద్యాలు అవును కొమరుకు—అవసరులూ ప్లాస్టిక్ కత్తిలాగా యివ్వడాయి. ఆ ఆటకత్తితో ఆడుకున్నప్పుడు రాళ్ళు యిస్తారుకుళ్ళు ఏ ప్రమాదమూ రాదేమో, గట్టిగా కొడితే ఆటకత్తి విరిగిపోయిందే కాని అతనికి ఏ ప్రమాదమూ జరగదేమో. ఆ అమాయకత్వంలో, తన ఆటకత్తితోనే వున్న ఆనందకత్తితో అదుగూ పడచ్చాడు; బలే, తిరుగు తన ఫొటోకు గాయాలు తగిలాయ్!

ఇటువంటివి ఎన్నో తప్పకుండ మని అని రామయ్యగారి అతడి భార్యగారి యూ వాటివరకూ గ్రహించగలరు.

ఈ వాడు ధనవంతుల యిళ్లల్లో పిల్లలకు తుపాకులు, సబ్ మెషిన్లు, యుద్ధ కాకలు, ఫైటర్ ప్లాంబర్లు — యిలు వంటి లోహపుగ్రహాలన్నీ ఆటవస్తువులుగా అమరుస్తున్నారు

ఒక ప్రక్క పిల్లలకు ఆటవస్తువుల రూపంలో విధ్వంసక సాధనాల పరిచయాన్ని కల్పిస్తూ యివరకు ప్రపంచ శాంతియనీ అదనీ యిదనీ పెద్ద పెద్ద పథకాలూ రాలేలూచేసి ప్రతికలలో వివరాలు ప్రచురించి శాంతి సాధకులం మేమే అంటూ ఛాటుకుంటాం దీనిలో ఏమయినా సబబు వున్నదా అని!

* * *

ఇటువంటి తప్పకు పనులన్నీ మనం కట్టిపెట్టాని, బాలబాలికలకోసం జాతీయ విజ్ఞానాన్ని పాటంగట్టు అనే ప్రధానంగా మన దేశీయ క్రీడావస్తువులను బాలబాలికలకు యిస్తూ వుండాలి అవసరం మన కొండపల్లి బొమ్మలు, నక్కపల్లి బొమ్మలు, కరణం చిందు నల్ల బొమ్మలు—వీటిలో కళ్ళని శిల్పం, చరిత్ర, విద్య, వినోదం అనీ వున్నాయ్ వాటికి స్థానంలేకుండా చేసి విదేశప్లాస్టిక్ బొమ్మలవంటివాటిని పట్టుకుని మన బాలబాలికలను ఆటు గుర్రమూ గాదు యిటు గాడిదా కాదు అనే స్థితిలో విడిచి పెడుతూవున్నాం. ఇది యెంతమాత్రమూ తగదు, దీనిని ఆరికట్టి తీరాలి.

—ఆచార్య,

తల్లిబిడ్డలకు వళ్లుకాలిన గాయాలు

ఒక విశ్వ మరణం!

కురుమద్దాలిలో సంఘటన

పూడుర్రు, నవంబర్ 9: కురుమద్దాలి గ్రామమునకు చెందిన ఒకరిని, ఆమె కుమారైనూ ప్రమాదస్థితిలో స్థానిక లోకల్ ఫండ్ ఆస్పత్రి కి తీసుకువచ్చారు వీళ్లిద్దరికీ వళ్ళు కాలినందువల్ల అయిన గాయాలకు చికిత్సగారు ప్రథమచికిత్సచేసి బందరు ప్రభుత్వ ఆస్పత్రికి పంపారు. ఈమె వయస్సు 30 ఏండ్లు. ఈమె చిన్నకుమార్తె ఇటువంటి గాయాలవల్లనే చనిపోయినట్లు తెలిసింది. ఈ ప్రమాదం గతరాత్రి సంభవించినట్లు తెలిసింది కురుమద్దాలి ఇక్కడికి 3 మైళ్ళలో వుంది.

పిసపాడు ఎద్దువాగులో యువకుని శవం

కత్తిపోట్ల మరణమని నిర్ణయం

పత్తేనపల్లి, నవంబర్ 9: పిసపాడు ఎద్దువాగులో ఇక్కడ ఒక శవం కూడ్చబడినట్లు స్థానిక పోలీసుస్టేషనుకు సమాచారం వచ్చింది. నిన్న పోలీసుజాగులెళ్లి పరిశీలించగా, సుమారు 18 ఏండ్ల యువకునిశవం బయటపడింది. క్రాపుతల, నీలిరంగు పాప్లిన్ చొక్కా, ఎర్రగీతలవున్న గోధుమ రంగు నిక్కరు జేబులో ఖాంటిన్ వెలవున్నాయి. శవపరీక్షచేసి పాటుమీద కత్తిపోటులో మరణించినట్లు తేల్చినారు. చొక్కా, నిక్కరు స్థానిక మేజస్ట్రేటు కోర్టులో భద్రపరిచారు. ఇతడెవరైనదీ తెలియలేదు.

ఆత్మార్పణలో 70 ఏండ్ల వైశ్య స్త్రీ హత్య

రూ. 400/- వస్తువుల అపహరణ

గన్నవరం, నవంబరు 10: ఆత్మార్పణలో 70 ఏండ్ల వైశ్య స్త్రీని మొన్న రాత్రి ఎవరో హత్యచేసి, ఆమెదగ్గర సుమారు రూ 400 విలువగల వస్తువులు అపహరించినట్లు తెలియవచ్చింది కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంటు, డి ప్యూటీ సూపరింటెండెంటు, ఇన్స్పెక్టరు మొదలైనవారు ఇక్కడి ముక్కాంపెట్టి దర్యాప్తు చేస్తున్నారు. ఇంతవరకూ నేరస్థుల గురించి ఎట్టి ఆచూకీ దొరకలేదని తెలిసింది. ఆ గ్రామంలో కొలదోజుల క్రిందటి దొంగతనాలు ఎక్కువ జరుగుతున్నట్లు ఆ స్త్రీ శవమును పరీక్షార్థం, ఈ పూరి ఆస్పత్రులో డాక్టరు లేనందున, కైజవాడ ఆస్పత్రికి పంపారు.

పంచవర్ష ప్రణాళిక

పండిత నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబరు 10 క్రిందటి పార్లమెంటు ఢిల్లీలో జరిగిన జాతీయాభివృద్ధి మండలి అంతిమ సమావేశంలో ప్రధానమంత్రి నెహ్రూ "పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను యిక మూడు నెలల్లో ముసాయిదాగా కాక జాతీయ ప్రణాళికగా భావించవలసివుంటుంది" అన్నారు

"దేశంలోని వివిధ రాజకీయపక్షాలతోనూ జాతీయ సంస్థలతోను, గడచిన నెలరోజులుగా జరుపుతూ వచ్చిన సంప్రతింపులను దృష్టిలో వుంచుకొని, ప్లానింగు కమిషన్ ప్రణాళిక ముసాయిదాలో వస్తువుదృష్ట్యా ఏమి కాపదృష్ట్యా ఏమి యింకో రెండుమూడు వారాల్లో చేయవలసిన మార్పులన్నీ చేస్తుంది తదనంతరం ఆ ప్రణాళిక ప్రజలకు నివేదించబడుతుంది

అత్యంతముగా దాని నిర్వహణకు ప్రజలూ ప్రభుత్వమూ పూనుకోవాలి మన ప్రణాళిక తుట్టతుదకు విఫలం అవుతుందా సఫలం అవుతుందా అనేది ప్రజల కృషి మీదనే ముఖ్యంగా ఆధారపడి వుంటుంది

ప్లానింగు అనేది మనం కొత్తగా కనిపెట్టిన విషయం కాదు మనకు పూర్వం అనేకజేలాలు ఆర్థికాభివృద్ధి నిమిత్తం ఇట్టి ప్రణాళికలు రచించుకోవడం వాటిని అమలుజరపడం జరిగింది అయితే మన ప్లానింగులో ఒక విశేషం మాత్రం వుంది ఇండియా అంటే ప్రత్యేకమైన దేశం ప్రజాస్వామ్యమూ త్రివిధాలుగా జాతీయాభివృద్ధి ప్రణాళికను రచించి దానిని అమలుపరచడానికి పూనుకోవటం అన్నది నిజంగా అపూర్వం అని చెప్పక తప్పదు. అయితే కేవలం ప్రజాస్వామ్య ధర్మాలను అవలంబించినంతమాత్రాన చేతనే ఏ దేశమును అభివృద్ధికి రాలేదు.

దేశంలో అనేక జాతులలో చేరవలసివుంటాయి, అక్షరాస్యత తక్కువగా కలుగజేసి ఈ ప్రణాళిక నిర్వహణకు అవిరామ కృషి అవసరమవుతాయి. ఇన్ని విషయాలు ఒక మూడేళ్ళేనాని అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిదేశంలోనూ అంతర్జాతీయ సంఘటనల ప్రాబల్యంవల్లా కొంత పరిణతస్థితి కాని ఈ బహురంగత కష్టులకు తట్టుకొని తట్టుకొని మన కర్తవ్యాన్ని మనం సాధించుకోవటంలో మన జనతా ఎంతో ఆసక్తి కలిగివుంటే.

జాతీయాభివృద్ధి మండలిలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు న్నూ ప్లానింగుకమిషన్ సభ్యులున్నూ పాల్గొని ప్రత్యేకించి కష్టపడి పనిచేస్తున్నారు మన దేశంలో ఒక్కొక్క రాష్ట్రం ఇరవై ఒక్కొక్క జిల్లాలతో ఏర్పడి వుంటుంది కాబట్టి ముఖ్యమంత్రులు తమ స్వరాష్ట్రానికు మరియు స్వజిల్లాకు సంబంధించి పట్టిన సమస్యలను గురించి ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులున్ను తీసికొన్న శ్రద్ధ మాపదేశమైనదనం, అట్టివి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులూ యిప్పుడు యిక్కడ కేవల స్వరాష్ట్ర ప్రతినిధులుగా కాక యావద్భారతదేశ ప్రతినిధులుగా సమావేశమై సమష్టి శ్రేయస్సు నిమిత్తం ఈ ప్రణాళికను నిర్వహించవలసి వుంటుంది కనుక మీరిందుకా అర్థించుకుంటూ కలిసి పనిచేయడం కూడ అవసరం కాగలదు. ఈ ప్రణాళిక నిర్వహణకై ప్రజలంతా అవసరమైతే అత్యధికత్యాగంతో కృషి చేయవలసివుంటుంది!"

హుగ్లీనదితో నౌకాయానానికి తగిన నీరు

పరక్కాదగ్గర ఆనకట్ట

కట్టాలని సూచన

న్యూఢిల్లీ, నవంబరు 10 హుగ్లీ నదిలో ఏడాది పొడుగునా తగినంతగా నీరు ఉండేట్లు చేయాలంటే పరక్కా అనేచోట గంగానదికి ఆనకట్ట కట్టటం ఒకటే మార్గమని భారత ప్రభుత్వపు ప్రత్యేక విచారణ సంఘం గట్టిగా విశ్వాస చేసినట్లు తెలుస్తున్నది ఈ సమస్య కిందటివారం ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించిందనీ, అవసరాన్ని గురించి కొంగాల్ ముఖ్యమంత్రి జాతీయ భారత ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి కరించినట్లూ తెలుస్తున్నది

కలకత్తారేవు ఉపయోగకరమైనదే హుగ్లీనదిలో తగినంతగా ఉండాలి.

త్వరలో ఆహారశాఖ మంత్రుల సభ

న్యూఢిల్లీ, నవంబరు 9: వివిధ రాష్ట్రాల ఆహారశాఖ మంత్రుల సభ త్వరలో యిక్కడ జరుగుతుందని తెలుస్తున్నది. ఆహార ధాన్యాల కంట్రోలు వుంచాలా? లేక పోతే కంట్రోలు విధానంలో ఏమైనా మార్పులు చేయాలా? అనే విషయం ఆ సభలో చర్చకు వస్తుంది.

కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు

ఇంకా సర్వే జరగాలని

భోస్లా కమిటీ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 10 'కృష్ణా పెన్నారు ప్రాజెక్టు విషయమై భోస్లా కమిటీవారు కొన్ని ప్రత్యేకమైన ఒక విశేష నిపాదు నివారణ చేయాల్సిందని తమ్ము కోరిన విషయాలకు తగిలిపోతే విషయజాలలో లభ్యంకాక పోవడంవల్ల నిర్ణయాలు చేయ వీలులేక పోయిందనీ యింకా సర్వే జరగాలని ఈ వివేదికలో కమిటీవారు సూచించారు' అని భారతప్రభుత్వ ప్లానింగ్ శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాగారు నేడు ప్రజాసభలో శ్రీ గోపాలరావ్ గారు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు, "కమిటీవారు సూచించిన సర్వేలను, పరిశీలనలను పాటించడానికి కృష్ణానదీజలాలు మద్రాసు ప్రభుత్వాలతో ఆలోచించి చర్యలు తీసుకుంటున్నాము, అని భూ రిసర్సు, పరిశోధన లభ్యంకాగానే విశ్లేషించాల్సినవని తమ్ము కోరిన విషయాలపై కమిటీవారు నివేదిక సమర్పిస్తారు" అని శ్రీ నందాగారు సమాధానమిచ్చారు.

కృష్ణా-గోదావరిపథకం జలములనిలో యోగానికి ఉత్తమ మార్గమును సూచించడానికి ప్లానింగ్ కమిషను 1951 సం డిసెంబరులో భోస్లా కమిటీని ఏర్పరిచిందని పాఠకులకు తెలిసేవున్నది

కోసీ ప్రాజెక్టు

పంచవర్ష ప్రణాళికలో కోసీప్రాజెక్టును చేర్చడానికి ప్లానింగ్ కమిషను వారు అంగీకరించారు యిప్పటికు జరుగుతున్న పరిశీలన పూర్తి కాగానే ప్రాజెక్టు నిర్మాణంప్రారంభమవుతుంది అని ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు ప్రజా సభలో నేడు తెలిపారు.

కాఫీధర తగ్గించే అవకాశము

కాఫీధరలు తగ్గించే అవకాశాన్ని భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వాణిజ్యశాఖమంత్రి శ్రీ డి పి కర్మర్కర్ గారు ప్రకటించారు.

దేశీయ కార్లు, ట్రక్కులు

కొనాలని కాంక్షిస్తే

'దేశంలో నిర్మితమైన కారులు, ట్రక్కులు కొనాలనుకునే వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు, రాష్ట్రీయ ప్రభుత్వాలకు ఉత్తరువులు జారీయైనవి రక్షణ శాఖలకు కొనవలసిన మోటార్లలో విశేష భాగం భారత కంపెనీలనుండే కొంటున్నారు' అని పరిశ్రమలశాఖమంత్రి శ్రీ టి. కృష్ణమాచారిగారు నేడు ప్రకటించారు

అపహృత స్త్రీలరక్షణ

'మా బెంగాలులో 50 మందితో సహా 1950 సం॥ ఏప్రిల్ లగాయతు పాకిస్థాన్‌లో 2,083 మంది అపహృత స్త్రీలను తెలనుండి విడిపించారు. ఈ కాలంలో భారతదేశంలో తెలనుండి విడిపించబడినవారి సంఖ్య 3,802 అని విదేశాంకశాఖ ఉపమంత్రి శ్రీ చందా గారు నేడు ప్రజాసభలో తెలిపారు. 'ప బెంగాలులో యెవ్వరూ కనబడలేదు పంజాబు పోలీసు తీర్పులూ కంగా భారతదేశంలో అపహృత స్త్రీలను విడిపించే కార్యక్రమాలు అధ్యక్షులు తప్పక తెలియాము. సుప్రీంకోర్టు మరొక విధంగా నిర్ధారించేవిధ తరువాత అపహృత స్త్రీలను తెలనుండి విడిపించే కార్యక్రమాలు తిరిగి ప్రారంభిస్తామని' అని ఉపమంత్రి తెలిపారు

ఘూసీ ప్రాజెక్టు నిర్మాణము

తక్షణం పూనుకోవాలని

ఆందోళన

ప్రాజెక్టుకమిటీ విజ్ఞప్తి

మూడ్యాపేట, నవంబరు 9: నల్లగొండ, ఖమ్మాలజిల్లాలు, సూర్యాపేట తాలూకాలకు సంబంధించిన ఘూసీ ప్రాజెక్టు నిర్మాణానికి తక్షణం పూనుకోవాలని ప్రాజెక్టు కమిటీ ప్రతినిధి వర్గం విజ్ఞప్తిగావిస్తూ, ఇటీవలనే హైదరాబాద్ ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖవారికి ఒక మెమొరాండం పంపుకున్నట్లు తెలుస్తున్నది

ఈ ప్రాజెక్టుకు చెందిన గ్రామాల ప్రతినిధులమని పరిచయిస్తూ త్వరలో ఒక సమావేశం జరుపుతారని తెలుస్తున్నది. ఈ సమావేశంలో ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ విషయాలు చర్చించి, సత్వర కార్యక్రమానికి పూనుకోగలందులకు విధానాలతో పాటు ఒక మెమొరాండం ప్రభుత్వానికి అందచేయనున్నట్లుగా ప్రాజెక్టుకమిటీ సభ్యులు కడు తెలియజేస్తున్నారు

అనుముల్లంక ప్రాజెక్టు

మహాసభ

విజయవాడ, నవంబరు 9 అనుముల్లంక ప్రాజెక్టు మహాసభ ఆధ్వర్యం సంఘ ఏర్పాటుకొరకు కొల్యూరు, తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెసు సంఘాల సంయుక్త సమావేశం యీ నెల 30 వ తేదీన అనకాపల్లి గ్రామంలో శ్రీ కొంతేపాటి సుబ్బన్న చౌదరిగారింట్లో జరుగుతుందని తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తిగారు ప్రకటించారు. (స్వ. వి)

సంపాదకునకు లేఖలు

నెల్లూరులో కలెక్టరు ఆఫీసు

అయ్యా, ఇక్కడ కలెక్టరు ఆఫీసు, పట్టణంమధ్యన ఉన్నది. దీనికి తూర్పు ప్రక్కన ఒక గేటు, దక్షిణపుప్రక్కన ఒక గేటు ఉన్నవి ఆఫీసుకు ముఖద్వారంగా, వచ్చేపోయేవారికి కడు సౌకర్యంగావున్న తూర్పుప్రక్క గేటును యీ మధ్య మూసివేశారు, ఇప్పుడు చాలాదూరం చుట్టుదిరిగి, దక్షిణపు గేటుగుండా ఆఫీసుకు వెళ్లవలసి వస్తున్నది. కలెక్టరు ఆఫీసుప్రక్క పోస్టాఫీసుకూడా ఉన్నది. అక్కడికి వెళ్లాలన్న చాలాయిబ్బందిగాఉన్నది. కాబట్టి, పూర్వంఉన్న, తూర్పు గేటు తెరిచి, ప్రజలకు యీ యిబ్బందిని తొలగించాలని కోరుతున్నాను.

నెల్లూరు ఒక పౌరుడు.

* * *

ఆంధ్రరాష్ట్రం తగదు

అయ్యా, మద్రాసు నగరం విషయానికి. ఆంధ్రరాష్ట్రంలో చేరాలా, తండ్రపరిపాలిత రాష్ట్రం కావాలా అను విషయాలపై, వాయకుల మధ్య తీవ్ర వివాదాలు బయలుదేరాయి. విధజన సంఘ శిక్షణలు చేసిన వారిలో ఒకరైన ప్రముఖ కాంగ్రెసు అధ్యక్షులు సంజీవరెడ్డిగారు, మద్రాసు నగరం పై ఆంధ్రుల హక్కులను పునర్విచారించవలసిందని అభిప్రాయపడ్డారు. మద్రాసు నగరానికి సంబంధించినంత వరకూ, అంగీకారం కుదిరేట్లు లేదు. అయితే రాయలసీమ మాత్రమైనా ఆంధ్రరాష్ట్రంలో చేరవలసిన రాయలసీమ జిల్లాలు సమీప భవిష్యత్తున అంగీకరించరేమోనని ఎలా ఊహించగలం? ముఖ్యంగా సంజీవరెడ్డిగారు గమనించి ఉండాలి. ఆంధ్రరాష్ట్రంలో చేరితే భవిష్యత్తు అర్థరాజ్యమన్నతికి ప్రభుత్వం ఉన్నదని రాయలసీమకు తెలుసు. ఆంధ్రరాష్ట్రం యేర్పడితే విపరీతమైనలోటు రాష్ట్రం అవుతుందని, రాయలసీమ అభివృద్ధికి ఖర్చుపెట్టేందుకు డబ్బు ఉండదనీ, రామకృష్ణగారు స్పష్టం చేసిన అనంతరమైనా, సంజీవరెడ్డిగారు కళ్ళు మూసుకొని ప్రవర్తించలేరు. రాయలసీమ పెద్దరాష్ట్రంలో అంతర్భాగమై ఉంటే, ఒక భాగంలోని ఆదాయాన్ని మరొకచోట మరో భాగానికి ఖర్చుపెట్టవచ్చునని, ముఖ్య మంత్రిగారితో, ఒక సందర్భంలో చెప్పారు. కాబట్టి రాయలసీమవారికి అర్థరాజ్యమన్నతిని, ఘనవాసు రాష్ట్రశ్రేయస్సును అభిలషించేవారు, రాష్ట్ర విభజనను ప్రతిఘటించడం, విశేషమంతే కాదు, మని విధ జనవల్ల అంధ్రులకు గాని, తమిళులకు గాని సుఖం ఉండదు.

మద్రాసు. ఆర్. సూర్యనారాయణ

* * *

విధియుపాధ్యక్షుడు వేదాధిపగగ్గయ్య

పేట బస్సుమార్గము

అయ్యా, విజయవాడనుంచి రోజు కోణకంచి, బండిపాలెం వ

పురపాలక సంఘాధ్యక్షుల ఎన్నిక

హిందూపురం కౌన్సిల్ సమావేశంనుంచి ఐదుగురు సభ్యుల నిష్క్రమణ

హిందూపురం, నవంబరు 10. స్థానిక పురపాలకసంఘ అధ్యక్షుపదవికి శ్రీ అబ్దుల్ వహీద్ సాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ ఎన్నిక నిమిత్తం, ఎక్సఫీషియో చైర్మన్ హోదాలో సబ్‌కలెక్టరు ఎ పి జయరామన్ గారు, యీ ఉదయం 11 గంటలకు, తమ అధ్యక్షతన పురపాలక సంఘ సభ్యుల రహస్య సమావేశం ఏర్పాటు చేశారు. 20 మంది సభ్యులు హాజరైనారు. మొదటగా, సభ్యులందరి చేత, అధ్యక్షులు పదవి ప్రమాణం స్వీకరింపచేశారు.

అనంతరం డాంతి భీమయ్యశెట్టి గారు లేచి, రూల్సు ప్రకారం ఎన్నిక సమావేశం నోటీసులు కొన్ని అర్హతలు అందజేయలేదని, అందువల్ల, పురపాలక సంఘాధ్యక్ష పదవి ఎన్నికకు ఈ సమావేశం యేర్పాటుచేయడం న్యాయతః చెల్లనేరదని అభిప్రాయపడి ప్రతిపాదించారు. సబ్‌కలెక్టరు గారికి 1-11-52 తేదీ మధ్యాహ్నానికి గాని ఎక్సఫీషియో హోదా రాలేదని, అందువల్ల అంతకుపూర్వం తయారు చేసి, సభ్యులకు అందచేసిన, సమావేశపు నోటీసులు చెల్లనేరవని, అసలు ఈ సమావేశపు నోటీసులు, పురపాలక సంఘ కార్యాలయంలో తయారు చేయవలసి వుండగా హెచ్‌కొండలో సబ్‌కలెక్టరు ఆఫీసునందు తయారుచేయబడినది, కాబట్టి నోటీసులు చెల్లనేరవని, అధ్యక్షుపదవికి జరుపబడే పురపాలక సంఘ సమావేశం, ప్రత్యేక సమావేశంగా పరిగణించవలసివుండగా, నోటీసులలో పురపాలక సంఘ సాధారణ సమావేశంగా ఉదహరింపబడిందని, కనుక సమావేశం జిల్లా మునిసిపాలిటీ చట్ట నిబంధనల ప్రకారం అక్రమమనీ, నోటీసులో అధ్యక్షుని ఎన్నిక అంశం ఒక్కటే మాత్రమే ఉదహరించబడవలసి వుండగా మిగతా అంశాలు గూడా చేరుపబడి వుండడంచేత సమావేశం చెల్లనేరదని, మరి కొన్ని అభిప్రాయాలు ప్రతిపాదించారు. అధ్యక్షులు యీ అభిప్రాయాలను త్రోసిపుచ్చారు కె కె రామలింగంగారు గూడా యిదే అభిప్రాయాలు లేగా అధ్యక్షులు త్రోసిపుచ్చారు. అంతట, సమావేశాన్ని వాయిదా వేయవలసిందిగా రామలింగయ్యగారు, తీర్మానం ప్రతిపాదించారు. దీనిని గూడా అధ్యక్షులు త్రోసిపుచ్చారు. వ్యవహారాన్నంతా, మినిట్సుపుస్తకంలో నమోదుచేయవలసిందిగా భీమయ్య శెట్టిగారు కోరారు. మినిట్సుపుస్తకంలో కాళ, ఒక చెల్లకాగితం చొప్పదపమోరుచేశారు సిమ్మట క్రియతులు దొంతి భీమయ్యశెట్టి, కె రామలింగయ్య, కె తిమ్మయ్య, కె. జి. కృష్ణయ్య, దాస అదికృష్ణయ్య సమావేశం నుంచి నిష్క్రమించారు.

తరువాత అధ్యక్షుపదవికి నామినేషన్లు కోరగా జి వరకిరిప్పగారు, అబ్దుల్ వహీద్ పేరును ప్రతిపాదించారు కదిరప్పబలపరచారు. ఇంకెవరి పేరు ప్రతిపాదింపబడక పోవడంచేత, అబ్దుల్ వహీద్ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ పురపాలకసంఘానికి ముస్లిం ఎన్నిక అవడం యిదే ప్రథమం ఎన్నిక అనంతరం శ్రీ వహీద్‌ను ఊరేగించారు.

శ్రీకాకుళం

స్థానిక పురపాలకసంఘ అధ్యక్షుపదవికి కాంగ్రెసు కౌన్సిలర్ ఇప్పిలి లక్ష్మీనారాయణగారు, యినాళ, కొద్ది మెజారిటీతో ఎన్నికైనారు రెవన్యూ డివిజనల్ ఆఫీసరు, ఎక్సఫీషియో చైర్మన్ కె పి కామ్యూల్ గారి అధ్యక్షతన, ఎన్నిక నిమిత్తం యీ సమావేశం జరిగింది. ముగ్గురు స్త్రీ కౌన్సిలర్లు సహా మొత్తం 20 మంది హాజరైనారు

మాజీ అధ్యక్షులు బి. వి. రామయ్యగారు, తురిమెళ్ల నీలాద్రిరావుగారిని అధ్యక్షుపదవికి ప్రతిపాదించగా, బి. వి. కాపు కృష్ణరావుగారు బలపర్చారు గానీడి వెంకట్రావు (మాజీచైర్మన్) ఇప్పిలి లక్ష్మీనారాయణగారి పేరు ప్రతిపాదించగా, ఎల్. బి కొనుమంటరావుగారు బలపరచారు. లక్ష్మీనారాయణగారికి 10 ఓట్లున్నూ నీలాద్రిరావుగారికి 8 ఓట్లున్నూ వచ్చాయి (స్వ వి.)

గుడియాత్తం

స్థానిక పురపాలక సంఘాధ్యక్షుపదవికి యినాళ, కాంగ్రెసు అభ్యర్థి గాజమక్కల చెందయ్యగారు ఎన్నికైనారు వీరికి 22 ఓట్లు, ప్రత్యర్థి కన్నెగారికి 6 ఓట్లు వచ్చాయి (స్వ వి)

పలోన పేట

స్థానిక పురపాలక సంఘ అధ్యక్షుపదవికి యీనాళ, కాంగ్రెసు అభ్యర్థి గాజమక్కల చెందయ్యగారు ఎన్నికైనారు వీరికి 22 ఓట్లు, ప్రత్యర్థి కన్నెగారికి 6 ఓట్లు వచ్చాయి (స్వ వి)

పలోన పేట

స్థానిక పురపాలక సంఘ అధ్యక్షుపదవికి యీనాళ, కాంగ్రెసు అభ్యర్థి పోటీ లేకుండా ఎన్నికైనారు వెంకటస్వామిగారు 15 సంవత్సరాలుగా యీ పురపాలక సంఘ అధ్యక్షులుగా ఉండి, యీ సమస్యకాలంలో, ఉద్దేశ్య పూర్వకంగా విరమించుకొన్నారు

అసిస్టెంటు కలెక్టరు యస్. వి సుందరంగారు, ఎక్సఫీషియో చైర్మన్ హోదాలో యీ ఎన్నిక నిమిత్తం పురపాలకసంఘ సమావేశం యేర్పాటుచేశారు. ప్రథమంలో సభ్యులందరిచేత పదవీప్రమాణం స్వీకరింపచేశారు. తరువాత కె అప్పలరాజుగారు, అధ్యక్షుపదవికి, మజారి వెంకటస్వామిగారి పేరు ప్రతిపాదించగా బొండపల్లిగారు బలపరచారు. ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది

ప్రొద్దుటూరు చైర్మన్ ఎన్నిక వివరాలు

ప్రొద్దుటూరు నవంబరు 11: పురపాలక సంఘాధ్యక్షుని ఎన్నిక నిమిత్తం నిన్న ఉదయం 10 గంటలకు, జమ్మలమడుగు ఆర్. డి. ఓ వెంకటరమణగారి అధ్యక్షతన పురపాలకసంఘ సభ్యుల ప్రత్యేక సమావేశం జరిగింది మొత్తం 24 మంది సభ్యులలోనూ 23 మంది హాజరైనారు సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారానంతరం, జనాబ్ షేక్ ఖాజా హుస్సేన్‌గారు ఇనాటి వెంకటరెడ్డిగారిని అధ్యక్షుపదవికి ప్రతిపాదించగా, జనాబ్ షేక్ పహీమున్నూరు సాహెబ్ గారు బలపరచారు. శ్రీ మంచాల కృష్ణయ్యగారు, జాటూరు వెంకట సుబ్బయ్యగారి పేరును ప్రతిపాదించగా ఎలిశెట్టి వెంకట సుబ్బయ్యగారు బలపరచారు పాతశోట మునిరెడ్డిగారు పాణ్యంఎర్రముని రెడ్డిగారి పేరును ప్రతిపాదించగా జనాబ్ షేక్ బడాదూదు సాహెబ్ గారు బలపరచారు. జనాబ్ షేక్ పహీమున్నూ సాహెబ్ గారు, మూర్తల కొండారెడ్డిగారి పేరును ప్రతిపాదించగా గోపారం సుబ్బయ్యగారు బలపరచారు. డా॥ వెంకటరెడ్డి, మూర్తల కొండారెడ్డిగారలు, ఉపసంహరించుకొనగా, మిగతా యిద్దరి మధ్య పోటీ జరిగింది వెంకట సుబ్బయ్యగారికి 12 ఓట్లు, మునిరెడ్డిగారికి 9 ఓట్లు వచ్చాయి.

కమిషనరు సి. వి. శంకరరావుగారు నూతన అధ్యక్షునికి కౌన్సిలర్లకు స్వాగతమిస్తు, మున్సిపాలిటీ పరిపాలన నిర్వహణలో, సహకారాన్ని అర్థించారు ఈ మున్సిపాలిటి అన్నివిధాలా పనుకబడి వున్నదని జాటూరు వెంకట సుబ్బయ్యగారు విద్యాసంతులు, ధనికులు అవడంచేత యీ మున్సిపాలిటీని అభివృద్ధిలోకి తేగలరని ఆశిస్తున్నానని ఆరి డి ఓ అన్నారు

కడప చైర్మన్ ఎన్నిక 24 న తేదీకి వాయిదా

స్థానిక పురపాలక సంఘాధ్యక్షుని ఎన్నికనిమిత్తం, రాజంపేట, ఆర్. డి పి ఎక్సఫిషియో చైర్మన్ హోదాలో యీ 10 వ తేదీ ఉదయం, ప్రత్యేకం గా పురపాలక సంఘసభ్యుల సమావేశం యేర్పాటుచేశారు కాని, అధ్యక్షు ఎన్నికగాని, సభ్యులచే ప్రమాణ స్వీకారంగాని ఏమీ తేకుండానే, నవంబరు 24 వ తేదీకి సమావేశం వాయిదా వేయబడింది.

ఏడురోజుల వ్యవధితో, సమావేశం నోటీసు తనకు జారీచేయబడనందున, యీ సమావేశం క్రమ విరుద్ధమని, 9 వ వార్డుకు చెందిన ఎస్ శ్రీనివాసాచారిగారు అధ్యంతరం తెలుపుతూ పిటీషన్ దాఖలు చేయుట, యీ వాయిదాకు కారణం.

న్యాయపట్టం ప్రకారంచూస్తే, శ్రీనివాసాచారిగారి వాదం సరియైనదే అయినా, వాస్తవ పరిస్థితుల రృష్ట్యా, ఆ వాదం నిలువదని, ప్రతిపక్షంతరపు, జాగీర్దార్ రామచంద్ర రావుగారు అన్నారు శ్రీనివాసాచారిగారికి, యీ పరిస్థితులవల్ల, సమావేశం నోటీసు ఒకరోజు ఆలస్యంగా జారీచేయవలసి వచ్చిందీ కమిషనర్, ఆర్ డి ఒకు వ్రాశారని, రామచంద్రరావుగారు ఆ సందర్భంలో ఉదహరించారు రామచంద్రరావుగారి అభిప్రాయంలో ఏకీభవిస్తు 18 గురు కౌన్సిలర్లు, ఎక్సఫీషియో చైర్మన్‌కు పిటీషను దాఖలు చేశారు

ఇదివరలో చైర్మన్‌పదవికి ముగ్గురు పోటీ చేస్తారని అనుకొన్నారుగాని, యిప్పుడా పోటీ యిద్దరిమధ్య ఉంచేటు కన్పడుతున్నది

శ్రీకాకుళం మున్సిపల్ కౌన్సిలు

శ్రీకాకుళం, నవంబరు 7 ఈపట్టణ మున్సిపల్ కౌన్సిలువారు క్రితంవారం డాక్టరు గెడ్డే వెంకట్రావునాయుడు గారధ్యక్షతను సమావేశమై మార్కెటు అయిటముల కాలుదార్లు 1, 2, 3, 5, 7, 10, 11, 12, 13, 14 మ్యున్సిపాలిటీ డబ్బు కట్టివందువ వారిపైని ఎట్టి చర్య తీసుకొన అవసరము లేదనియు, 4, 6, 8, 9, 15 అయిటముల కాలుదార్లు డబ్బు కట్టనందున్ను 16 రోజులలోగా బాకీ కట్టవియడల కాలు రద్దుచేయుటకును తీర్మానించారు శ్రీ మంసు వెంకటరాఘవరావుగారు ఓటు చేయలేదు టి నీలాద్రిరావుగారు హాజరుకాలేదు.

శ్రీ పుత్తేటిగుత్తి వీరభద్రరావుగారు తయారుచేసిన గాంధీవిగ్రహాన్ని హైస్కూలులో పెట్టుటకునూ, వారికి రు 200 లు పారితోషికంగా ఇచ్చుటకును తీర్మానించారు

ఒంగోలు చైర్మన్ పదవికి టి లక్ష్మీనరసింహంగారి ఎన్నిక

ఒంగోలు, నవంబరు 11: ఈరోజు ఉదయం స్థానిక పురపాలకసంఘ అధ్యక్షుపదవికి, కాకా లక్ష్మీనరసింహంఅనే చిదకన్నయ్యగారు ఎన్నికైనారు వీరికి 12 ఓట్లు, ప్రత్యర్థిగా నిలిచిన డా॥ సి రామకృష్ణగారికి 6 ఓట్లు వచ్చాయి. ఈపురపాలక సంఘానికి వైశ్యులు ఎన్నికఅవడం యిదే ప్రథమం ఎన్నిక అనంతరం శ్రీ వహీద్‌ను ఊరేగించారు.

విశాఖపట్నం మున్సిపల్ ఉప ఎన్నిక

16 వ వార్డు నుంచి వడ్డాది అప్పారావుగారి ఎన్నిక

విశాఖపట్నం, నవంబరు 11 ఈ పురపాలక సంఘానికి, 16 వ వార్డు నుంచి జరిగిన ఉప ఎన్నికలో, వడ్డాది అప్పారావుగారు గెలుపొందారు రెండు-16, 16-వార్డుల నుంచి లోగడ ఎన్నికైన సాంబమూర్తి పోమయాజగారు, 16 వార్డుకు సభ్యుడుగా ఉండి, 16 వ వార్డు సభ్యత్వానికి రాజీనామా యివ్వడంచేత యీ ఉప ఎన్నిక నిన్న జరిగింది. ఈ పుదయం ఓట్లు లెక్కపెట్టారు. మొత్తం పోలైన ఓట్లు 849 వడ్డాది అప్పారావుగారికి 390, పి హెచ్. సూర్యనారాయణగారికి 359, ఎం. ఎస్. నాయక్‌గారికి 266, టి పోలయ్యగారికి 62 ఓట్లు వచ్చాయి 9 ఓట్లు చెల్లలేదు ఎం ఎస్ నాయక్ యిదివరకు ఒకసారి ఓడిపోయిన అభ్యర్థి (స్వ. వి.)

విజయనగరం చైర్మన్ ఎన్నిక

17 వ తేదీని జరుపుటకు నిర్ణయం

విజయనగరం, నవం 10. స్థానిక పురపాలకసంఘ అధ్యక్షు ఎన్నిక నవంబరు 17 వ తేదీన జరుపుటకు, సబ్‌కలెక్టరు దశరథరామయ్యగారు ఎక్సఫీషియో చైర్మన్ హోదాలో నిర్ణయించారు. ఆప్రకారం సభ్యులకు నోటీసులు జారీచేశారు.

ఈ పురపాలకసంఘ ఎన్నికలలో కాంగ్రెసువారు అధికారికంగా పోటీ చేయలేదు. కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టుపార్టీలు పోటీచేశారు గాని, అవి పురపాలక సంఘంలో సంపాదించిన స్థానములు నామమాత్రమే కౌన్సిలులో ఏ ఒక్కపార్టికి ఖచ్చితమైన బలం లేదు. అధ్యక్షు ఉపాధ్యక్షు ఎన్నికకు తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతున్నది ఇంతవరకూ అవి ఒకదారి పట్టలేదు ఇప్పటి ధోరణిబట్టి అధ్యక్షు స్థానానికి ముగ్గురు పోటీ చేయబోతున్నట్లు తెలుస్తున్నది.

ఉపాధ్యక్షుని ఎన్నిక ప్రస్తుతం జరపడంలేదు. అధ్యక్షుని ఎన్నిక అంతరం, దీనికి తేదీ నిర్ణయింపబడును (స్వ వి)

సంజీవరెడ్డిగారి ప్రకటన

(1-వ పేజి తరువాయి)

అంగీకరించవలసివుంటుందని స్వామీ సీతారాం అన్నారు

"ఆంధ్రరాష్ట్రం విషయంలో మద్రాసు విషయం పెద్దచిక్కుగ పరిణమించింది నిర్వివాద ప్రాంతాలతో రాష్ట్రమును ఏర్పాటుచేస్తూ వివాద ప్రాంతాల భవిష్యత్ తేల్చుటకు తగు ఏర్పాట్లు చేయాలని సూచించియున్నాను

సరిహద్దుల ప్రత్యేక పరిపాలనా ప్రాంతం చెయటం మంచిదని ఏనాడో సూచించియున్నాను నగరము ఆంధ్ర అరవ రాష్ట్రములకు పమిష్టి రాజధానిగ వుండవచ్చును. ఈమూడు రాష్ట్రములకు ఒక గవర్నరు వుండవచ్చును కిష్కింధ ఇల్లాంటి సూచనే చేసి నప్పుడు తాత్కాలిక పరిష్కారమార్గముగ అంగీకరించి యున్నాను ఇవి ఏవీ పనిచేయకపోతే కేంద్రప్రభుత్వం ఉభయపార్టీలను విని తీర్పు ఇవ్వాలి అది ప్రభుత్వం యొక్క కనీసధర్మం అని స్వామిసీతారాం అన్నారు.

ప్రశ్నలకు సమాధానం ఇస్తూ రాష్ట్రము ఏర్పడితే కమ్యూనిస్టు రాజ్యమై పోతుందని కొందరు వాదిస్తున్నారనీ ఆ సంబ్లీలో ప్రస్తుతపు బలమును బట్టి చూచినా అట్టి ప్రమాదము సంభవించే అవకాశం లేదని, అనివయమై భయపడ నవసరం లేదనిస్వామీజీ అన్నారు

ఈసమస్య పంచాయతీ శేక మన్య వర్తి ద్వారా పరిష్కారమయ్యే అవకాశంలేని యెడల తాను ప్రాయోపవేశం చేసి ప్రాణమును యమునకు అర్పించవలసి వుంటుందని కూడా చివరికి స్వామీజీ అన్నారు

కార్యదర్శి శ్రీకె వెంకటరమణారావు వందనము అర్పించారు

శ్రీ పొట్టి శ్రీరాములుగారి ఆరోగ్యం

మదరాసు, నవంబరు 9. ఆంధ్ర రాష్ట్రనిర్మాణంకొరకు అక్టోబరు 19 నుండి ప్రాయోపవేశం చేస్తున్న శ్రీ పొట్టి శ్రీరాములుగారి స్థితి అత్యాపత్తి కరంగ లేదని వారిని పరీక్షించిన డాక్టర్ల బోర్డు తెలియజేసింది

ఆంధ్రరాష్ట్రసినీ ఉద్యోగస్థుల కార్యవర్గ సమావేశం

విజయవాడ, నవంబరు 10: ఆంధ్ర రాష్ట్ర సినిమా ఉద్యోగస్థుల సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ కె సత్యనారాణగారి అధ్యక్షతన యిక్కడ జరిగి సర్వసభ్య సమావేశము నవంబరు 28 వ తేదీన జరుపుటకు నిర్ణయించారు.

రంగుజాతులన్నీ కలిస్తే మలాక్షతత్వం కూలిపోతుంది

నైగీరియా మంత్రి ఉద్ఘాటన: పోర్ట్ ఎలిజబెత్‌లో ఆఫ్రికన్ల సమ్మె

కొలంబో, నవంబరు 10: "దక్షిణాఫ్రికాలో ఉన్న రంగుజాతులంతా కలిసి పర్యవసానంగా మలాక్షతత్వం కూలిపోతుంది" అని నైగీరియా ప్రధాని (ఆఫ్రికా) స్థానిక సంస్థల మంత్రి ఒబాఫెమీ అవలో నేడిక్కడ ఉద్ఘాటించారు

నైగీరియాలో బ్రిటన్ ఏర్పాటు చేసిన పార్లమెంటు ప్రాంత కౌన్సిల్‌లో అవలో స్థానిక వ్యవహారాల సభ్యుడుగా ఉన్నారు వ్యవసాయ సభ్యుడు ఎం ఆర్ అకిన్‌లోయేతో కలిసి సింహళ, ఇండియాల పర్యటన జరుపుతున్నారు.

కలంబో, పాకిస్థాన్‌ల వంటి కొద్ది దేశాలు మినహా సమితిలో రంగుజాతులను అణచివేసే శక్తి లేదు. ఈ విషయంలో శ్రద్ధతీసుకొనవలసిన అవసరం కలదు. రంగుజాతుల భద్రత ఆసేదిపారి విక్షత మీద నే ఆధారపడి ఉన్నది. స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ఆఫ్రికన్లకు సానుకూలంగా బలపరచాలి ఆఫ్రికను అధికారంలోకి వస్తే తెలుపు భద్రత ఉండదని యూరపీయులు భయాన్ని మేము తొలగిస్తాము

మేము దార్శన్యాన్ని సమర్థించం అట్లాగే సంపూర్ణ స్వాతంత్ర్యానికి మినహా మరి దేనికీ అంగీకరించం" అని అవలో వివరించారు.

ఆఫ్రికన్ల సమ్మె సన్నాహం

కేప్‌టౌన్, నవంబర్ 10: పథల మీద విక్షేధాన్ని విధించినందుకూ, కర్ఫ్యూ జారీచేసినందుకూ నిరసనగా నేడు పోర్ట్ ఎలిజబెత్ ఆఫ్రికన్లు సమ్మె చేస్తున్నారు పోలీసుల ముప్పు హెచ్చాలన్నిటి నీ కాపలా కాస్తున్నారు సమ్మెను ఆదేశించిన ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ప్రజలను శాంతంగా ఉండవలసిందనీ, ఉద్రేక పడి తగాదాలు రాకుండా చూడాలనీ విజ్ఞప్తిచేసింది

రైల్వేలో పనిచేసే ఆఫ్రికన్లు మినహా మిగిలినవారంతా సమ్మెచేస్తున్నారు

పోర్ట్ ఎలిజబెత్, ఈస్ట్‌లండన్ కలహాలపై సమగ్రమైనవారణను ప్రభుత్వం జరపాలని దక్షిణాఫ్రికా ప్రతిపక్ష నాయకుడు స్ట్రైస్ నేడు జోహాన్స్‌బర్గ్‌లో ప్రకటించారు.

దక్షిణాఫ్రికాలో మరొక చోట జాతి కలహం

ఆరుగురి మరణం

ఈస్ట్‌లండన్ (దక్షిణాఫ్రికా) నవంబర్ 10. నిన్న ఇక్కడ జరిగిన ఒక కొట్లాటలో ఇద్దరు తెల్లజాతివాళ్లు, నలుగురు ఆఫ్రికన్లు మరణించారని నేడు అధికారికంగా ప్రకటించబడ్డది. ఆఫ్రికన్లు అక్రమసమావేశాన్ని కొనకజానిని జరుపుతూ, పెదరగొట్టటానికి వచ్చిన పోలీసులపై రాళ్లు విసిరారనీ అందువల్ల పోలీసులు కాల్పులు జరిపారనీ ప్రకటించబడ్డది. అనేకమంది ఆఫ్రికనులు పోలీసులూ గాయపడ్డారు

ఈ సంఘటనకు తరవాత తెల్లజాతీయులమీద ఆఫ్రికనులు దెబ్బతీశారు డా॥ ఎల్స్‌క్వీనాన్ అనే క్రైస్తవ పాస్టరిని (వైద్యురాలు) కొందరు ఆఫ్రికనులు తగలపెట్టగా, ఆమె అందులోనే చిక్కుకుని మరణించింది ఒక తెల్ల ఇన్సూరెన్స్ ఏజంటు కూడా చనిపోయినాడు ఆఫ్రికార్ పత్రికాధిపతి ముగ్గురు యూరపీయులు, అయిదుగురు ఆఫ్రికనులు మరణించినట్లు తెలుస్తున్నది

అనంతరం ఆఫ్రికన్‌లు అనేక భవనాలను తగలపెట్టారు

కింబర్లీ దగ్గర గత వారాంతంలో కల్లోలాలు జరిగిన రెండుప్రాంతాల్లో 800 మంది సాయుధపోలీసులు కాపలా కాస్తున్నారు కల్లోల సమయంలో పోలీసుల కాల్పులవల్ల చచ్చిపోయిన ఆఫ్రికనుల సంఖ్య నేడు 14 అయింది గాయపడ్డ 88 మందిలో నలుగురి స్థితి ప్రమాదకరంగా ఉన్నది కింబర్లీలో ఇళ్లు తగలపెట్టటం మూలంగా 40 వేల పౌనుల నష్టం వచ్చినట్లు ప్రకటించబడ్డది విద్యుచ్ఛక్తి తీగలు తెంచివేయబడ్డవి నిన్నటివరకూ 45 మంది అరెస్టయినారు

ఈస్ట్ లండన్ కింబర్లీలలో రైఫుల్ కమాండో (హోంగార్డుల పెద్దరు) దళంవాళ్లు గస్తీ తిరుగుతున్నారు

మాజీఇరాన్ ప్రధాని ప్రాసిక్యూషన్

బిల్లుపై ఇరాన్ రాజు సంతకము

టెహరాన్, నవంబరు 10 పర్షియా పార్లమెంటు యిటీవల ఆమోదించిన మూడుబిల్లులపై షాంరాజాగారు నేడు సంతకం చేశారు జనరల్ రజ్‌మారా హంతకుడని అంటున్న ఖలీల్ టహమాసిబీని విడుదలచేయడానికి ఒక బిల్లు ఉద్దేశిస్తున్నది తక్కిన రెండు బిల్లులు మాజీ ప్రధాని గవామ్‌సుల్తానేను ప్రాసిక్యూట్ చేసి, ఆతని ఆస్తిని జప్తుచేయడానికి ప్రభుత్వానికి అధికారమిస్తున్నది.

"చైనాతో యుద్ధం వస్తే బ్రిటిష్ ప్రజ పాల్గొనదు"

బెవాన్ స్పష్టీకరణ

అంకారా, నవంబరు 10 చైనా భూభాగంతో యుద్ధం తటస్థిస్తే అందులో బ్రిటిషు ప్రజలు పాల్గొనరు అని కార్మిక కమిటీ నాయకుడు బెవాన్ నేడు ఒక ప్రకటన చేశారు

బెవాన్ హోవర్ గెలిచినందు వల్ల ఇజ్జత్ అనుమానం కల్గజానికి కారణం అయింది. ఆయన గెలుపు జాతీయ ప్రభుత్వానికి కలిగించింది. అమెరికాలో ఈ క్లిష్ట సమయంలో ఒక రెపూబ్లికాన్ అధ్యక్షుడుగా తుండటం ఉచితం అనే వాదాన్ని అయితే బెవాన్ హోవర్ గెల్చినందువల్ల అయిన్న అభినందిస్తున్నాను ఆయన కనుక, కొరియా యుద్ధాన్ని ముగింపుచేసే నిమిత్తం యుద్ధక్షేత్రాన్ని చైనాలోకిగూడా విస్తృతంచేస్తే బ్రిటిషు ప్రజ తెల్వరూ ఆయన్ను బలపరచరని స్పష్టంగా చెప్పుచు గూడా దలచుకొన్నాను

సమితి కార్యాలయానికి బెవాన్ స్వంత ప్రతినిధి

వాషింగ్టన్, నవంబరు 8: సమితిలో ముఖ్యంగా కొరియా విషయంలో అమెరికా ప్రభుత్వవిధానాన్ని బలపరచడానికి కొత్త అధ్యక్షుడు తనస్వంత ప్రతినిధి ఒకన్ని ఐక్యరాజ్య కార్యాలయానికి పంపించాలనీ, బెవాన్ హోవర్ అభిప్రాయాలు ఎలా ఉండేదీ తెలియకపోవడంమూలాన్న జనరల్ అసెంబ్లీ కార్యక్రమంలో ప్రతిష్టంభన ఏర్పడవలసివచ్చిందనీ సెనేటర్ అలెగ్జాండర్ వైలీ ఈవేళ యిక్కడ ప్రకటన చేశారు

అమెరికా జపాన్ ఆరువుకొలు ఒప్పందం

ఈ వారంలోనే జరిగే సూచన

టోకియో, నవంబరు 9: అమెరికా జపానుల మధ్య ఆరువు కలులు ఒప్పందం ఒకటి జరుగుతుందని అభిజ్ఞవర్గాల పేర్కొంటున్నారు

వీరు చెబుతున్న దానిని బట్టి ఈ వారంలోనే ఈ ఒప్పందంమీద సంతకాలు జరుగుతాయి. ఈ ఒప్పందం రెండు సంవత్సరాలపాటు అమలులో వుంటుంది. అంతేగాక మరో రెండు సంవత్సరాలపాటు దీన్ని పొడిగించేందుకు వీలుగా అట్టి అంశం గూడా ఒకటి ఇందులో కలిపి ఉట్టంకింపబడుతున్నది

ఇక ఈ ఒప్పందాన్ని అనుసరించి అమెరికా జపానుకు అనేక విధాలుగా సహాయం చేస్తుంది ముఖ్యంగా సముద్ర రక్షణ బలాలను పెంపొందించుకొనేందుకుగాను జపానుకు 18 ఫ్రిగేట్లను 50 లాండింగు నౌకలను ఇస్తుంది

తూర్పు పశ్చిమ పంజాబుల సరిహద్దున తుపాకి కాల్పులు

ప్రజాసభలో నెహ్రూ ప్రకటన

